www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

సోమవారం 27.01.2025

జాతీయ జెండా ఎగురవేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ



# ఘనతంత్ర వేడుకలు

- ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభావో సుబియాంటో
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకం ఎగురు వేశారు. త్రివిధ దళాల సైనిక వందనం స్వీకరించారు. ఈ సారి గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభావో సుబియాంటో హాజరయ్యారు.. గణతంత్ర వేడుకల్లో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. మరోవైపు గణతంత్ర వేడుకల్లో భాగంగా నేషనల్ వార్ మెమోరియల్ వద్ద అమర జవాన్లకు ప్రధాని మోదీ,రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఢిల్లీ వ్యాప్తంగా 70వేల మంది పోలీసులు, 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు మోహరించాయి. ఢిల్లీ మొత్తం వేల సంఖ్యలో సీసీ కెమెరాలతో నిఘా ఉంచారు. రిపబ్లిక్ డే ఉత్సవాల్లో త్రివిధ దళాల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎర్ర కోట నుంచి రాష్ట్రపతిభవన్ వరకు సైనిక కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కవాతులో ఇండోనేషియా సైన్యం కూడా పాల్గొన్నది. కర్తవ్య పథ్ లో గణతంత్ర వేడుకల సంబురాలు అంబరాన్నంటాయి. కర్తవ్య పథ్ కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.

–న్యూ ఢిల్లీ

WANTED విలేకరులు కావలెను



'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది. ప్రజలకు, ప్రభుత్వానికి, నాయకులకి మధ్య సమాచార వారధిగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పాఠకుల దిక్సూచిగా 'కలంజ్యోతి' పాఠకుల మన్ననలను పొందుతున్నది. మరింత నాణ్యమైన వార్త సమాచారాన్ని, వార్త ప్రపంచాన్ని విస్తరించడానికి ప్రజలకు అందించాలనే సంకల్పంతో నియోజకవర్గ, మండలాల వారీగా కంట్రీబ్యూటర్లు నియమించుకోవాలని భావిస్తున్నము.

సెల్ : 9494 009 003



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**కలంజ్యోతి, నర్సంపేట :** ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలను అర్హులైన వారందరికీ అందజేశామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించే నాలుగు పథకాలను ఖానాపూర్ మండలంలోని రాగంపేట, చెన్నారావుపేట మండలంలో అమీనాబాద్, నెక్కొండ మండలంలో బొల్లికొండ గ్రామాల్లో నాలుగు పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పీసీసీ సభ్యులు పెండం రామానాద్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ ట్యాక్సీ డ్రైవర్ అండ్ ఓనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ ట్యాక్సీ డ్రైవర్ అండ్ ఓనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ సతీష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. డ్రైవర్ సమస్యల గురించి, సంక్షేమ బోర్డు ఏర్పాటు గురించి, ఏకీకృత రేటు, కిలో మీటర్ల నిర్ధారణ గురించి, ప్రమాద బీమా రెన్యువల్, భవిష్యత్ విధివిధానాలు తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. డ్రైవర్ల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు విస్మరించాయని, తెలంగాణలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనైనా డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. డ్రైవర్లు అండ్ ఓనర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎం.కొండల్ రెడ్డి, కో కన్వీనర్ బి.రవిగౌడ్, కోచైర్మన్ సిహెచ్.ప్రేమ్ చందర్ రెడ్డి, కె.ఫ ణికుమార్, ఎండి.ముక్తార్, బి.స్వామిముదిరాజ్, ఎ.సత్యం నేత. జనార్ధన్ ముదిరాజ్, కమిటీ సభ్యులు కె.నాగరాజు పాల్గొన్నారు.





### రెడ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో..

**కలంజ్యోతి, కొడిమ్యాల్ :** మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంగడి బజార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య జనగణమన జాతీయ గీతాళాపన ఏడూ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, రిటైర్డ్ ఆర్మీ పోలీస్ నాతే ప్రదీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### సంక్షేమానికి, సంస్కృతికి..

# ప్రజా ప్రభుత్వం పెద్దపీట

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జెండావిష్కరించిన గవర్నర్





**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణలోని ప్రజా ప్రభుత్వంపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసల వర్షం కురిపించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కీలక ప్రసంగం చేశారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి, సంస్కృతికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నముకగా మార్చినట్లు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 25 లక్షల మందికి పైగా రైతుల ఋణాలు మాఫీ చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం రైతులకు రైతు భరోసా అందిస్తున్నదన్నారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వబోతున్నట్లు తెలిపారు. సన్నరకం బియ్యానికి బోనస్ అందించామని వెల్లడించారు. 2024 వర్షాకాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయిందన్నారు. 50 లక్షల పేద కుటుంబాలకు గృహ జ్యోతి అందిస్తున్నట్లు చెప్పారు. యువత సాధికారత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు.

**జాతీయ జెండా ఆవిష్కరణ..**

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పతాక ఆవిష్కరణకు సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు హాజరై అమరులకు నివాళులర్పించారు. జెండావిష్కరణకు ముందు గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు జుబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సచివాలయంలో సీఎస్ శాంతికుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## మల్యాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశా లలు, పోలీస్ స్టేషన్, వివిధ పార్టీల ఆఫీసుల వద్ద, కుల, యువజన, మహిళ సంఘాల వద్ద, ప్రెస్ క్లబ్ ముందు జాతీయ పథకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ ప్రవీణ్, సీఐ నీలం రవి, ఎంఈఓ జయసింహారావు, తదితరులు పాల్గొన్నారు. మల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యువజన నాయకుడు దొంతరవేణి శేఖర్ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. అలాగే పలువురు చిన్నారులు వేసిన ప్రముఖుల వేషధారణ ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా, నిబంధనలను పక్కనపెట్టి మల్యాలలో పలువురు మాంసం విక్రయాలు దర్జాగా కొన సాగించిన, అధికారులు పట్టించుకోలేదని పలువురు విమర్శించారు.

**కొండగట్టులో..**

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.







# కలంజ్యోతి

3

సోమవారం 27.01.2025 Local News




























## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

### మంచిర్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** అందరి సహకారంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బి. సత్య ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 76వ ,గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు, బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే ఫిష్ మొబైల్ రూ.10 లక్షల గల వాహనాన్ని పంపిణీ చేశారు. అర్హత గల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 64, కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్‌స్‌ను అయన తిలకించి వివరాలను తెలుసుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం తో గౌరవ వందనం తెలియజేసి. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.



### విపక్ష నేతగా బాధ్యత నిర్వరించనప్పుడు

# ఆ పదవి ఎందుకు?

## సీఎం రేవంత్‌రెడ్డి

- నారాయణపేట జిల్లా కోస్గిలో సభ
- కేసీఆర్ పై రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు
- ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి?



**కలంజ్యోతి, నారాయణపేట :** నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? విపక్ష నేతగా బాధ్యత నిర్వరించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? అంటూ కేసీఆర్ పై ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు మేలు చేయకపోగా.. మేం ప్రాజెక్టుల కోసం భూ సేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. 'మన ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకురావాలని ప్రయత్నించాను. కానీ, మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు.. ఏం పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబం లాగా.. సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే మంచిదా? కేసీఆర్ లాగా కుటుంబంలో అందరికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు నేను. కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు' అని విమర్శనాస్త్రాలు సంధించారు.

**పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. 'గ్రామ సభల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫామ్ హౌస్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ప్రజల వద్దకే పాలన వచ్చింది. ఎమ్మెల్యేలు, అధికారుల ప్రజల వద్దకే వెళుతున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్నది. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వచ్చి దరఖాస్తులు తీసుకుంటున్నది. పేదలంతా ఎక్కడున్నా రేషన్ కార్డు తీసుకోవాలి. మా ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనుకంజ వేయదు. నాడు తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయింది. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా, ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది' అని వివరించారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట





## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలం జ్యోతి, నిర్మల్ :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారికి మెమోంటోలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు నోటు బుక్స్, పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిళ అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్ మహంతి, రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.





కలంజ్యోతి

5


Cinema

సోమవారం 27.01.2025


# పారదర్శకంగా సంక్షేమ పథకాలు

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

### అర్హులకు మంజూరు పత్రాలు అందజేత




**కలంజ్యోతి, మంచిర్యాల :** ప్రజాసంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల ఆమోదంతోనే పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలం ర్యాలీ, గడ్ పూర్ గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు లతో కలిసి లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన, కుల గణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామ సభలు, వార్డు సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించామన్నారు. జాబితాలో పేర్లు రాని అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి అమలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని వివరించారు. అందులో భాగంగానే జిల్లాలో హాజీపూర్ మండలం ర్యాలీగడ్ పూర్ గ్రామంలో పథకాల అమలును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం అయిన భూములకు ఏడాదికి 12 వేల అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో 202324 సంవత్సరంలో 20 రోజులు, అంతకంటే ఎక్కువ పనిచేసిన వారికి ఏడాదికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి రూ.5 లక్షల ఇంటి నిర్మాణం కొరకు అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# హామీలు అమలు ఘనత కాంగ్రెస్‌దే

## నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

**కలంజ్యోతి, నిర్మల్ :** దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం వాస్తాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారినప్పటికి, పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రకటించనున్నదని అన్నారు. హామీల అమలు విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల ప్రచారాలను నమ్మి ఆగం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సోనియా సంతోష్ రాథోడ్, బాపయ్య, రఫీ, ఏల్చల్ గంగారెడ్డి తదితరులు ఉన్నారు.



# ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

**కలంజ్యోతి, మల్యాల :** ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన పలువురికి ఆదివారం యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు. మల్యాల మండలంలో పని చేస్తున్న ఏపీవో శ్రీనివాస్, ఈసీ మనోజ్, తదితరులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగ అనందరెడ్డి, మాజీ యూత్ మండల అధ్యక్షుడు నేరెళ్ళ సతీష్ రెడ్డి, కటుకం వినయ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నర్సాపూర్ లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి — కలంజ్యోతి, నర్సాపూర్





# గణతంత్ర వేడుకల్లో కొలను

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కైసర్ నగర్ లో సయ్యద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే మన భారత రాజ్యాంగం చాలా ప్రాముఖ్యత కలిగిన రాజ్యాంగమని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, డివిజన్ మైనార్టీ చైర్మన్ సయ్యద్ షఫీ, మహమ్మద్ కరీం భాయ్, గంగాధర్, మహమ్మద్ ఆసిఫ్, అజీమ్, మహమ్మద్ సమీర్, జాఫర్, మహేందర్, సయ్యద్ ముజాహిద్దీన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసిద్ధార్థలో గణతంత్ర వేడుకలు



కలంజ్యోతి, సిరిసిల్ల : గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్లో గల శ్రీసిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ పల్లె రాజిరెడ్డి ప్రిన్సిపల్ పాకాల తిరుపతి గౌడ్ లు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించరు.